జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 18-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 103 పేజీలు: 8 వెల : రూ.7



# మళ్లీ వీఆర్‌లోకే..

* పలువురు సీఐలకు బదిలీ * ఉత్తర్వులు జారీ చేసిన విశాఖ డీఐజీ
* పనిచేయని లాబీయింగ్ * మరో వారం రోజుల్లోపే ఎస్ఐలకు స్థానచలనం

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 17 (వార్త):** విశాఖ రేంజ్ పరిధిలో మరికొందరు సీఐలను బదిలీ చేస్తూ శనివారం డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీఐలలో ఎక్కువమందికి విశాఖకు వీఆర్‌కు పంపించారు. ఈ జిల్లాలో పనిచేసిన ఎక్కువ మంది సీఐలకు విశాఖ రేంజ్ కార్యాలయానికి వీఆర్‌గా బదిలా కావడం చర్చనీయాంశమైంది. సీఐలు కొందరు పోస్టింగ్‌ల కోసం మంత్రులు, ఉన్నతాధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకుండా పోయిందని గుసగుసలు వినిపించాయి. ఈనెల మొదటి వారంలోనే పలువురిని బదిలీ చేశారు. వారికి పోస్టింగ్‌లు ఇవ్వకుండా వీఆర్‌లోనే ఉంచారు. కొందరు లాబీయింగ్ చేసినా ఉపయోగం లేకుండా పోయింది. అయితే నరసన్నపేట సీఐగా ఉన్న బూర ప్రసాదరావుకు మాత్రం మళ్లీ శ్రీకాకుళం జిల్లాలో పనిచేసే అవకాశం దొరికింది. టెక్కలి సీఐ పి.పైడయ్యకు విశాఖపట్నం వీఆర్, నక్కపల్లి సీఐ అంబటి విజయకుమార్‌కు టెక్కలికి, రాజాం సీఐ దాడి మోహనరావుకు కాశీబుగ్గ అర్బన్‌కు, కాశీబుగ్గ సీఐ ఆనంద్‌కు విశాఖపట్నం వీఆర్‌కు, ఎల్విన్‌పేట సీఐ పాండ్రంకి సత్యనారాయణకు ఆమదాలవలస సర్కిల్‌కు, ఆమదాలవలస సీఐ జి.దివాకర్ వాయునందన యాదవ్‌కు విశాఖ వీఆర్‌కు, విశాఖలో వీఆర్‌లో ఉన్న బూర ప్రసాదరావుకు కళింగపట్నం మెరైన్ సీఐగా బదిలీ అయింది. కాగా, ఈనెల మొదటి వారంలో శ్రీకాకుళం ట్రాఫిక్ సీఐ ఎం.అవతారంకు జేఆర్‌పురం సీఐగా, శ్రీకాకుళం టాస్క్‌ఫోర్సు సెల్ సీఐ చరకాన సూరినాయుడుకు విజయనగరం ట్రాఫిక్ సీఐగా బదిలీ అయింది. జేఆర్‌పురం సీఐ జి.రామచంద్ర రావుకు విశాఖ వీఆర్, కొత్తూరు సీఐ ఆర్.వేణుగోపాల్‌కు విశాఖ వీఆర్, సోంపేట సీఐ హెచ్.మల్లేశ్వరరావుకు విశాఖ వీఆర్‌కు, నరసన్నపేట సీఐ బూర ప్రసాదరావుకు విశాఖ వీఆర్‌కు పంపించారు. సీఐడీ విభాగంలో సీఐగా ఉన్న కె.శ్రీనివాసరావుకు నరసన్నపేట సీఐగా బదిలీ అయింది. ఇంటెలిజెన్స్ సీఐగా ఉన్న కునుకు శ్రీనివాసరావుకు టెక్కలి రూరల్ సీఐగా, టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళికి విశాఖ వీఆర్‌కు పంపించారు. ఏసీబీ సీఐగా ఉన్న మీసాల చిన్నంనాయుడుకు ఇచ్ఛాపురం సీఐగా, ఇచ్ఛాపురం సీఐగా ఉన్న టి.ఇమ్మాన్యుయల్ రాజుకు శ్రీకాకుళం డీఎస్‌బీకి బదిలీ అయింది. శ్రీకాకుళం డీఎస్‌బీ సీఐగా ఉన్న ఆర్.సత్యనారాయణ రెడ్డిని విశాఖ వీఆర్‌కు, శ్రీకాకుళం రూరల్ సీఐగా ఉన్న లెంక సన్యాసినాయుడును విశాఖ వీఆర్‌కు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో ఆమదాలవలస, పాతపట్నం, పలాస సీఐలకు ఇంకా బదిలీలు పెండింగ్‌లో పెట్టగా ఆమదాలవలస, పలాస సీఐలకు ఈసారి బదిలీ చేశారు. ఇంకా పాతపట్నం సీఐకి మాత్రం బదిలీ కాలేదు. మరో వారం రోజుల్లోగా ఎస్ఐలకు కూడా బదిలీ అయ్యే అవకాశం ఉందని పోలీసు వర్గాలు చర్చించుకుంటున్నారు.



# పదో రోజుకు.. దువ్వాడ ఫ్యామిలీ డ్రామా



* ఎమ్మెల్సీతో పాటు జడ్పీటీసీకి నోటీసులిచ్చిన పోలీసులు
* శ్రీనుతోనే ఉంటా: వాణి
* ససేమిరా అంటున్న శ్రీనివాస్

**శ్రీకాకుళం క్రైం/టెక్కలి, ఆగస్టు 17 (వార్త):** దువ్వాడ ఫ్యామిలీ కథా చిత్రం శనివారం పదో రోజుకు చేరింది. ఈ వ్యవహారం రోజుకో మలుపు తిప్పు తోంది. ఏరోజు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అందరికన్ను ఈ ఫ్యామిలీపైనే ఉంది. ఇరు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. దువ్వాడ వాణి రోజుకో కొత్త డిమాండ్‌ను శ్రీనివాస్ ముందుకు తీసుకొస్తున్నారు. దువ్వాడ శ్రీనుతో కలిసి ఉంటానని, అతను ఉంటోన్న ఇంట్లోనే ఉంటానని వాణి చెబుతుండగా, దీనికి శ్రీనివాస్ ససేమిరా అంటున్నారు. దీంతో వారి మధ్య గొడవ రోజురోజుకూ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. దువ్వాడ శ్రీనివాస్ దంపతులకు 41 ఏ కింద టెక్కలి పోలీసులు నోటీసులు అందజేశారు. నోటీసులను తీసుకునేందుకు తొలుత వాణి ముందుకురాలేదు. ముందు శ్రీనివాస్‌కు ఇవ్వాలని, తనకు కాదని పోలీసులతో ఆమె వాదించారు. దీంతో పోలీసులు ఎమ్మెల్సీ శ్రీనివాస్‌కు నోటీసులు జారీ విషయంలో మండలి చైర్మన్‌కు సమాచారం ఇచ్చారు. మండలి చైర్మన్ అనుమతి ఇవ్వడంతో దువ్వాడ శ్రీనుకు పోలీసులు నోటీసులు అందజేశారు.

కాగా, దువ్వాడ శ్రీనివాస్‌కు పోలీ సులు నోటీసులు ఇచ్చిన తర్వాత వాణి కూడా నోటీసులు తీసుకుంది. ఆమె శ్రీనివాస్ కొత్త గృహం ఆవరణలోనే నిరసన కార్యక్రమం చేపడుతున్నారు. తనకు ఆస్తి అవసరం లేదని, దువ్వాడ శ్రీనుతో కలిసి ఉంటానని చెబుతున్నారు. శ్రీను కొత్తగా నిర్మించిన ఇంట్లోనే ఉంటానని తెగేసి పేర్కొంటున్నారు. తనకు ఏ ఆస్తి వద్దని, కూతుళ్ల భవిష్యత్‌ను చూసుకుంటే చాలని చెబుతున్నారు.

## భూలోకమాత విగ్రహం ధ్వంసం

**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 (వార్త):** ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి గ్రామంలో భూలోక మాత విగ్రహాన్ని అగంతకులు ధ్వంసం చేశారు. శనివారం ఉదయం గ్రామానికి చెందిన రోకళ్ల జానకి పూజ కోసం ఆలయం వద్దకు వెళ్లి ధ్వంసమైన విగ్రహాన్ని చూసి గ్రామస్థులకు తెలియజేసింది. దీంతో గ్రామస్థులు ఆలయానికి వచ్చి ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.






## వైద్యుల నిరసనాగ్ని

* వైద్యురాలిపై హత్యాచారాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వైద్యులు ఆందోళన
* పలుచోట్ల విధుల బహిష్కరణ
* రోడ్డెక్కి నినాదాలు చేసిన వైద్యులు, సిబ్బంది
* నిందితులను ఉరి తీయాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్

లోపల పేజీల్లో

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 76 మందికి వైద్య పరీక్షలు

**బూర్జ, ఆగస్టు 17 (వార్త):** అల్లెనలో బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పావని ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కె.అప్పలస్వామి, హెల్త్ సూపర్వైజర్ సరోజినీ, ఎంఎల్‌హెచ్‌పీ ప్రవల్లిక, ఏఎన్ఎం మాలతీ , సతీష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను మెరుగు పరచండి

**జలుమూరు, ఆగస్టు 17 (వార్త):** ప్రభుత్వం నిరుపేదలకు నేరుగా వైద్య సహాయం అందిస్తున్న 104 వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. శనివారం మాకివలస పంచాయతీలో నిర్వహిస్తున్న 104 వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు ఏ మేరకు అందుతున్నాయో రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సేవలను ఆయా గ్రామాల్లోని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సొంత నిధులతో రహదారి మరమ్మత్తులు

**బూర్జ, ఆగస్టు 17 (వార్త):** శ్రీకాకుళం నుంచి పాలకొండకు వెళ్ళే ప్రధాన రహదారిలో సింగన్నపాలెం వద్ద సర్పంచ్ ప్రతినిధి తులగాపు శ్రీనివాస రావు సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టారు. గత పాలకుల నిర్లక్ష్యానికి అయిదేళ్ళుగా కనీస మరమ్మత్తులకు నోచుకోక పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. దెబ్బతిన్న రోడ్డుతో స్థానిక ప్రజలు,వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. రాక పోకలు సాగించే క్రమంలో చాలా మంది మృత్యువాత పడ్డారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో బీఎస్ఎఫ్ జవాన్ దుర్మరణం ప్రతి ఒక్కరినీ కలచివేసింది.ప్రజల ఇబ్బందులను గమనించిన శ్రీనివాసరావు సొంత నిధులను వెచ్చించి గుంతలు పూడ్చారు. ప్రజా సేవకుడిగా వారు పడుతున్న సమస్యల పరిష్కారానికి రోడ్డు బాగు చేయిస్తున్నట్టు తులగాపు శ్రీనివాసరావు తెలియజేశారు

## మహిళ వైద్యులకు రక్షణ కల్పించాలి

**సారవకోట, ఆగస్టు 17 (వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వైద్యురాలు సృజన కుమారి తెలిపారు. సారవకోట మండలం బుడితి సిహెచ్సి పరిధిలో ఇటీవల జరిగిన మహిళ వైద్యురాలు ఘటనపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళా వైద్యులకు రక్షణ కరువైందన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

**సారవకోట, ఆగస్టు 17 (వార్త):** స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని రెండో ఎంఈఓ భూలక్ష్మి సూచించారు. శనివారం సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాంప్లెక్స్లో ఉపాధ్యాయులకు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే బుడితి ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఈ సమావేశం నిర్వహించారు.

## ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ

**నరసన్నపేట, ఆగస్టు 17 (వార్త):** ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని విద్యాశాఖ రిసోర్స్ పర్సన్స్ సూచించారు. శనివారం బోర్డు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరసన్నపేట తదితర పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్సు నిర్వహించారు. విద్యార్థులను ఆకర్షించే విధంగా బోధనా విధానం ఉండాలన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులో మెలకువలను వివరించారు.

## నరసన్నపేట సీహెచ్‌సీ పాలనాధికారిగా సంతోష్


**నరసన్నపేట, ఆగస్టు 17 (వార్త):** నరసన్నపేట సామాజిక ఆసుపత్రిలో పరిపాలన అధికారిగా వి.సంతోష్‌ను ఇటీవల వైద్యశాఖ నియమించింది. ఈ క్రమంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల పనితీరు ఆసుపత్రి నిర్వహణ తదితర అంశాలపై పర్యవేక్షిస్తానన్నారు ఆస్పత్రి ప్రాంగణంతోపాటు కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు కూడా సేకరించి వారికి సేవలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసు కుంటామని పేర్కొన్నారు.

## దివ్యాంగులు దర్యాప్తునకు హాజరుకండి

**జలుమూరు, ఆగస్టు 17 (వార్త):** సైరిగాం పంచాయతీలో పలువురు నకిలీ దివ్యాంగ ధ్రువపత్రాలతో పింఛను పొందుతున్నారని గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈనెల 20న శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో సదరం ధ్రువపత్రాల నిర్ధారణకు హాజరు కావాలని 33 మంది పింఛనుదారులకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో పి.ఉమామహేశ్వరరావు శుక్రవారం తెలిపారు. దర్యాప్తునకు హాజరు కాకపోతే అనర్హులుగా గుర్తించి పింఛన్లు తొలగిస్తామన్నారు.

## వంశధారకు వరద

**హిరమండలం, ఆగస్టు17 (వార్త):** వంశధార క్యాచ్‌మెంట్ ఏరియాల్లో పడుతున్న వర్షాలకు వంశధార నీటి మట్టం పెరిగింది.శనివారం గొట్టాబ్యారేజి 8 గేట్లను 20 సెంటీమీటర్ల ఎత్తులో ఎత్తి 8,010 క్యూసెక్కుల నీటిని సంబంధిత అధికారులు దిగువకు విడిచిపెడుతున్నారు. గొట్టాబ్యారేజి కంట్రోల్ కార్యాలయ విభాగం డిఈఈ ఎం.రంగనాయకులు మాట్లాడుతూ ఒడిశా క్యాచ్‌మెంట్ ఏరియాల్లో 9.88 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. గొట్టాబ్యారేజిలోకి 12వేలు క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు. గొట్టాబ్యారేజికి అనుసంధానమైన కుడి ప్రధాన కాలువ ద్వారా 488 క్యూసెక్కులు,ఎడమ ప్రధాన కాలువ ద్వారా 1,785 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నామన్నారు. మండలంలో 52 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆయన తెలిపారు.



# పాఠశాల అభివృద్ధికి..
# పూర్వ విద్యార్థుల సాయం

**మందస, ఆగస్టు 17 (వార్త):** సొండిపూడి పంచాయతీ బాలాజీపురం గ్రామానికి చెందిన సంకోయి. శ్రీనివాస్, సుజాత దంపతులు ఔదార్యం చూపారు. గ్రామంలో నిర్మిస్తున్న అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టకు కూడా లక్ష రూపాయలు విరాళాన్ని ఇటీవల అందించారు. కొత్తపల్లి గ్రామంలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహంగా రూ.10వేలు విలువ చేసే బహుమతులు అందజేశారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లో ఓ కంపెనీలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల పరీక్షా సామగ్రిని కూడా సొండిపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ దంపతులు అందజేశారు. తాను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని, ఈ స్థాయికి చేరుకున్నానని, భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు మరింత సహకారం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, సుజాత దంపతులకు స్థానిక ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వర రావు,



ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, ఎం. దామోదరం, ఎం.లక్ష్మణ రావు, ఎస్.కిరణ్ కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, ఎం.చిత్రసేను, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, స్థానిక సర్పంచ్ సేనాపతి దివ్యమురళీ, ఎస్ఎంసి కమిటీ చైర్మన్లు, మెంబర్లు, ధన్యవాదాలు తెలియజేసారు.



### మందస ఉన్నత పాఠశాలకు..

మందస మండలంలోని జిల్లుండ పంచాయతీ ఉమాగిరి గ్రామానికి చెందిన నాసాపు మురళీ విద్యార్థి ఔదార్యం చూపారు. ఆయన శ్రీరాజాశ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988వ సంవత్సరంలో 10వ తరగతి వరకు చదువుకున్నారు. మురళీ చదువుకున్న విద్యాలయం ఇటీవల దాతల సాయంతో మరమ్మతులు జరుగుతుండడంతో రూ.20వేలును అందజేసి, దాతృత్వాన్ని చూపారు. మురళీ దాతృత్వంపై మందస హైస్కూలు ఓల్డ్ బిల్డింగ్ రిస్టోరేషన్ ఫోరం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.



## వానొస్తే ఇళ్లలోకి వరదనీరు

**కొత్తూరు,ఆగస్టు 17 (వార్త :** మండల కేంద్రంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి కొత్తూరు-హడ్డుబంగి గెడ్డ పొంగి పొర్లడంతో సమీప వీధి ఐన దళిత పేట (రెల్లి) వీదిలో భారీగా వరదనీరు చేరింది. వీధుల్లోకి ఇళ్లలోకి వరద నీరు చేరటంతో అక్కడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు రాతపూర్వకంగా పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చిన స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఆయన వెంట దూళి అప్పన్న, ప్రసాద్, మిన్నారావు ఉన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**కొత్తూరు,ఆగస్టు 17 (వార్త):** పశ్చిమ బెంగాల్ లో వైద్యురాలిపై హత్యాచారానికి నిరసనగా కొత్తూరు మండలంలోని వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది శనివారం విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఈ నిరసన ర్యాలీలో ప్రధాన వైద్యాధికారి డి.కిషోర్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ బొత్సను కలిసిన రెడ్డి శాంతి

**కొత్తూరు, ఆగస్టు 17 (వార్త):** ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం తన సోదరుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌తో కలిసి విశాఖలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, గొర్లె కిరణ్ కుమార్‌తో పాటు శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, నేతలు పిరియా సాయిరాజ్, కరిమి రాజేశ్వరరావు, అంధవరపు సూరిబాబు తదితరులు ఎమ్మెల్సీ బొత్సను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**మెళియపుట్టి, ఆగస్టు 17(వార్త):** కలకత్తాలోని వైద్య విద్యార్థిని హత్యాచారానికి పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సిబ్బంది డిమాండ్ చేశారు. శనివారం మెళియాపుట్టి మండల కేంద్రంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రల వైద్యులు, సిబ్బంది ర్యాలీ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మెళియాపుట్టి, చాపర, కరజాడ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## బంగ్లాదేశ్‌లో హిందువులను కాపాడాలి

**మందస, ఆగస్టు 17 (వార్త):** భారతదేశం పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవ హారం మందసలో జరిగింది. బంగ్లాదేశ్ లో ఉంటున్న హిందువులకు రక్షణ కల్పించాలని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మందస పట్టణంలోని పురవీధుల్లో శాంతిర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో జగదీష్ పండా, గణేష్, పూనా జయకృష్ణ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పొందర దుద్దిష్టిపాత్రో, రట్టి లక్ష్మణరావు, చంద్రమౌళి, కిషోర్, పూర్ణచంద్ర మహరణ, పూనా రవిరాజ్, యోగా బృందం సభ్యులు ఇప్పిలి కేశవరావు, వడ్డి అప్పారావు, కిల్లంశెట్టి నాగేశ్వరరావు, దేవరశెట్టి కామేశ్వరరావు, వడ్డి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.




# వైద్య విద్యార్థిని హత్య అమానుషం

- *వైద్యులకు రక్షణ కల్పించాలి
- *నిందితుడ్ని బహిరంగంగా ఉరితీయాలి
- *మానవహారం, ర్యాలీ

**హిరమండలం, ఆగస్టు 17 (వార్త):** ప్రాణాలు కాపాడే వైద్యులకు రక్షణ కల్పించాలని తహశీల్దార్ బి.వెంకటరమణ, మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు అన్నారు. కోలకత్తాలో ఆర్‌జిఆర్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థిని దారుణ హత్యకు నిరసనగా హిరమండలం, చొర్లంగి ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేశారు. శనివారం మండల కేంద్రం ఆర్టీసి బస్‌స్టేషన్ ఆవరణలో వైద్య సిబ్బంది మానవహారం చేపట్టారు. వారికి తహశీల్దార్, ఎంఈవోలు సంఘీభావాన్ని తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోలకత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడ్డ వారిని బహిరంగంగా ఉరితీయాలని, ఆసుపత్రులలో వైద్య సేవలు అందజేస్తున్న వైద్యులపై దాడులు చేయటం హేయకరమైన చర్య అని అన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి జూడాలు,వైద్యులు,వైద్య సిబ్బందికి రక్షణకు కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు అలికాం - బత్తిలి ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిరమండలం, చొర్లంగి పిహెచ్‌సి వైద్యాధికారులు సిహెచ్.సాయిగీత, ఫరూఖ్ హుస్సేన్, యశ్వంత్ కుమార్‌లతో పాటు పిహెచ్ఎన్ఎం వై.మోహిని, సూపర్‌వైజర్ రోజా రమణి, ఈవో ధర్మారావు, ఏఎన్ఎం, ఆశా, ఆరోగ్య సహాయకులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పోలాకిలో స్కూల్ కమిటీ ఎన్నికలు




**పోలాకి, ఆగస్టు 17 (వార్త):** ఈదులవలస గ్రామం వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో స్కూల్ కమిటీ ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఇటీవల జరిగిన ఈ ఎన్నికలలో భాగంగా గొడవలు జరగడంతో శనివారానికి వాయిదా పడింది. ఈ క్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని స్థానిక ఎస్సై పి.సత్యనారాయణ తెలిపారు.



### అధికారులు, ప్రజాప్రతినిధులు..

# సమన్వయంతో పని చేయాలి

*** రూరల్ మండలాన్ని నెంబర్ 1గా తీర్చిదిద్దుదాం * ప్రారంభించిన పనులను నిలుపుదల చేయకుండా పూర్తి చేయండి * రాగోలు పంచాయతీని కార్పొరేషన్‌లో కలపాలి * మండల సర్వసభ్య సమావేశంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు17(వార్త):** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, రూరల్ మండలాన్ని రాష్ట్రంలోనే నెంబరు 1 మండలంగా తీర్చిదిద్దుకునేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంబటి నిర్మల అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రారంభించిన పనులను అసంపూర్తిగా నిలిపివేయవద్దని వాటిని పూర్తి చేయాలని బిల్లులు చెల్లించే బాధ్యత తనదని కాంట్రాక్టర్లకు సూచించారు. నైరా, కల్లేపల్లి గ్రామాల్లో ఎస్సీ సామాజిక భవన నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని చెప్పారు. ఫేజ్ 1, 2లో తవ్విన రోడ్లను నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. మధ్యలో నిలిపివేసిన పనులకు సంబంధించి జిల్లాపరిషత్ నుంచి నిధులు రావాల్సి ఉంటే ఆ నిధులను తెప్పించాలని జడ్పీటీసీ రుప్ప దివ్యకు సూచించారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని గ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన కూడా చేయకుండా ప్రజలను గాలి కొదిలేసిందన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పించే దిశగా తాను సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. మన గ్రామాలకు సమన్వయంతో అభివృద్ధి చేసుకుందాం.. ప్రభుత్వ పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావాలని చెప్పారు. రాగోలు పంచాయతీని కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చి అభివృద్ధి చేయాలన్న ఆలోచన తనకు ఉందని ఆ గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ ప్రకాశరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సత్యన్నారాయణ, తహశీల్దార్ ఎస్.గణపతిరావు, జడ్పిటీసీ, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరయ్యారు.

## ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించాలి



**సంతబొమ్మాళి, ఆగస్టు 17 (వార్త):** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నౌపడ ఏఎస్ఐ మెట్ట చంద్రరావు సూచించారు. ఎస్సై కిషోర్ వర్మ ఆధ్వర్యంలో నౌపడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఎస్ఐ వాహన తనిఖీలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ లేని ప్రయాణం ప్రమాదకరమని, ప్రతి వాహనదారుడు ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమని తెలిపారు. హెల్మెట్ ధరించని వారిపై జరిమానాలు అమలు చేస్తున్నామన్నారు. పదేపదే నిబంధన ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

# షెడ్యూల్ కులాలను విభజించే హక్కు లేదు

*** ఎస్సీల్లో ఐక్యత దెబ్బతీసేందుకు కుట్ర * వర్గీకరణ వల్ల దళితులకు ఒరిగేదేమీ లేదు * దళిత ఐక్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బెంజిమెన్ * సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 17 (వార్త):** షెడ్యూల్ కులాలను, తెగలను విభజించే అధికారం సుప్రీంకోర్టుకుగానీ, కేంద్రానికి గానీ, రాష్ట్రానికి లేదని దళిత ఐక్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బెంజిమెన్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆదివారంపేట నుంచి ఏడురోడ్ల కూడలి మీదుగా సూర్యమహల్ నుంచి రైతుబజారు జంక్షన్ లోని అంబేద్కర్ భవనం వరకు కొనసాగింది. ముందుగా ఆదివారంపేట జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రయోజనాలు చేకూరేలా వర్గాలుగా విభజించొచ్చని ఈ విభజన వల్ల దళితులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ, ఎస్సీ ఎస్టీల క్రీమీలేయర్ విధానాలపై చర్చించారు. రాజ్యాగంలో 341 ఆర్టికల్ ప్రకారం పార్లమెంట్‌గానీ, రాష్ట్రపతి ఆమోదం లేకుండా ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. వర్గీకరణతో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు అన్యాయం చేస్తే ఆయా రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో, దేశంలో అన్ని అగ్రకులాల రాజకీయ పార్టీలు కుట్ర పన్ని దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని చెప్పారు. చైతన్యవంతులైన అంబేద్కర్ వారసులుగా ఐక్యంగా ఉంటూ అణగారిన వర్గాల కోసం పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం కన్వీనర్ ఎన్ భరత్‌భూషణ్‌రాజు, ఎస్సీ, ఎస్టీ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతల దుర్గారావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ గంజి ఎజ్రా, బి. మురళీకృష్ణ, బోనెల అప్పారావు, అంపోలు ప్రతాప్, సంజీవరావు, జాన్, తవిటయ్య, కె రాజు, బలగ మోహన్, నందేష్, పిన్నింటి అప్పన్న, కె.ఎన్ మూర్తి, బమ్మిడి వేణుగోపాల్, తిర్లంగి రామకృష్ణతో పాటు జిల్లాకు చెందిన మాలమహానాడు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించండి

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 17 (వార్త):** వాలంటీర్లకు న్యాయం చేయాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడా యుగంధర్, ఏపీ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ లు అన్నారు. వాలంటీర్లకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయి పడ్డ రెండు నెలల గౌరవ వేతనాన్ని మంజూరు చేయించాలని, వాలంటీర్లను బలవంతపు రాజీనామాలుగా గుర్తించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. క్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వాలంటీర్లకి 10వేలు జీతం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే నెరవేర్చాలన్నారు. గడిచిన రెండు మూడు నెలల నుంచి జీతభత్యాలు ఇవ్వలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, స్థానిక వాలంటీర్స్ రాంబాబు, కిషోర్ పాల్గొన్నారు.

## 14న జాతీయ లోక్ అదాలత్



**శ్రీకాకుళం లీగల్, ఆగస్టు 17 (వార్త):** జాతీయ లోక్అదాలత్ కక్షిదారులకు ఒక మంచి అవకాశం అని జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా అన్నారు. స్థానిక జిల్లా కోర్టు భవనంలో జిల్లాలో గల న్యాయమూర్తులతో వర్చు వల్‌గా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 14న జాతీయ లోక్అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు ప్రీ లీటిగేషన్ కేసులను ఎక్కువ చేయాలని కోరారు. కక్షిదారుల మధ్య మధ్యవర్తిత్వం చేయించి వారి వాదనలు తెలుసుకొని వారిమధ్య వున్న సమస్యను తొలగించడానికి మధ్యవర్తిత్వం ఉపయోగపడు తుందని చెప్పారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు, జిల్లాలో గల న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## పోలీసుల సమక్షంలో ఎస్ఎంసి ఎన్నికలు

**హిరమండలం, ఆగస్టు 17 (వార్త):** పోలీస్ సిబ్బంది సమక్షంలో స్కూల్ మేనేజ్‌మెంట్ ఎన్నికలు జరిగాయి.ఇటీవల జరిగిన మండలంలో ఎస్ఎంసీ ఎన్నికలు కోరం లేక హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గొట్టా ఎంపియుపి, చిన్నకొల్లివలస ఎంపీపీ పాఠశాలలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు శనివారం ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.కేశవరావు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ పర్యవేక్షణలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండకుండా ఉండేందుకు ఎస్.ఐ జి.నారాయణ స్వామి పోలీస్ బందోబస్త్ నడుమ ఎన్నికలు నిర్వహించారు.ఈ మేరకు మండల విద్యాశాఖాధికారి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎంస్ఎంసి అధ్యక్షుడిగా సింహాద్రి కళ్యాణి, ఉపాధ్యక్షుడిగా గొంటి అప్పయ్యలను ఏకగ్రీవంగా ఎంపికయ్యారని ఆయన తెలిపారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు, విద్యావేత్త తూలుగు తిరుపతిరావు మాస్టారు, తెదేపా నాయకులు లాడి కృష్ణ,ఎంపీటీసి తట్ల శంకరరావు,యందవ తవిటయ్యలు వారిని అభినందించారు. అలాగే గొట్టా ఎంపియుపి పాఠశాలకు దాసరి స్వాతి,ఉపాధ్యక్షులుగా పుట్ట రాజును ఎంపికయ్యారు. అలాగే చిన్నకొల్లివలస ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు గైర్హాజరవ్వటంతో కోరం లేక ఎన్నిక వాయిదా పడినట్లు ఆయన తెలిపారు. ఎస్ఎంసీ ఎన్నికలు ఎలాంటి వివాదాలు జరగకుండా ఎస్ఐ జి.నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.

## వృద్ధురాలిపై కోతుల దాడి

**మందస, ఆగస్టు 17 (వార్త):** మండలంలోని బెల్లుపటియా గ్రామానికి చెందిన కొండల సావిత్రి అనే వృద్ధురాలిపై కోతులు దాడి చేశాయి. పొలం పనులకు వెళ్తున్న ఆమెపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు తక్షణమే స్పందించి, ఆమెను సిరిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా, ఈ ప్రాంతంలోని బెల్లుపటియా, సిరిపురం, పొత్తంగి, బుషాబద్ర తదితర గ్రామాల్లో కోతుల దండు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దాడులు చేసి, గాయపరుస్తున్నాయి. పంటలను నష్టపరుస్తున్నాయి. ఇళ్లల్లో దూరి వండిన వంటలు, తినుబండారాలను ఎత్తుకెళ్తున్నాయి. అటవీశాఖాధికారులకు ఫిర్యాదు చేసినా, ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కోతుల బెడద నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కిమ్స్ వైద్యుల నిరసన

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 17 (వార్త):** కోల్‌కతాలోని వైద్యురాలిపై హత్యకు నిరసనగా శ్రీకాకుళం నగరంలోని కిమ్స్ ఆస్పత్రి ఎదుట వైద్యులు, సిబ్బంది విధులు బహిష్కరించి శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిని అత్యాచారం చేసి హత్య చేయడంతో దేశం సిగ్గుతో తలదించుకుందన్నారు. నిరసన కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రి ఎం.డి. డా. గూడేన సోమేశ్వరరావు, డా. బాల నర్సింహ, డా. పైల రమేష్, డా.గౌతమి, డా. కేదార్ నాథ్, డా. భాను మూర్తి, డా.పైల రమణ. డా.రామలింగ్వేర్, రొక్కం భాస్కరరావు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యుల.. నిరసనాగ్ని




*** కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారాన్ని నిరసిస్తూ విధుల బహిష్కరణ * కాశీబుగ్గలో వైద్యుల నిరసన ర్యాలీ * తప్పు చేసిన వారికి తక్షణమే శిక్షించాలి: ఎమ్మెల్యే శిరీష**

**పలాస, ఆగస్టు 17 (వార్త):** కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్యకు చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష డిమాండ్ చేశారు. పలాస లోని ఐఎంఎ సేవ్ ఉమెన్, సేవ్ సొసైటీ పేరున పలాస కాశీబుగ్గలో వైద్యులు నిరసన ర్యాలీ నిర్వహించారు. పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన వైద్యులు, సిబ్బంది, వివిధ ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థిని, విద్యార్థులతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేశారు. కాశీబుగ్గ పాతబస్టాండ్ వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ ర్యాలీలో పలాస ఎమ్మెల్యే పాల్గొని సంఘీభావం తెలిపారు. వైద్యులు విధులు బహిష్కరించి రోడ్డెక్కి నినాదాలు చేశారు. వైద్యులను ఉద్దేశించి గౌతు శిరీష మాట్లాడుతూ ఒక ప్రజాప్రతినిధిగా కాకుండా ఒక మహిళగా ఒక మహిళా వైద్యురాలిపై జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. తప్పు చేశారని తెలిసిన వెంటనే మానవ మృగాలకు తక్షణమే కఠినంగా శిక్షించినట్లయితే ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కావన్నారు. ప్రతీ ఇంటిలో ఆడపిల్లలకు ఎలా మెలగాలని క్రమశిక్షణ చెప్పిన తల్లిదండ్రులు తమ ఇంటిలో పెరిగే పురుషులకు కూడా అంతే క్రమశిక్షణ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి సంఘటనలపై కొత్త చట్టాలు రూపొందించాలని, తప్పు చేసిన వారికి తక్షణమే కఠినంగా శిక్షించాలని. అలా కాకుండా తప్పు చేసిన వారికి మానవ హక్కుల సంఘాలు వెనకేసుకొచ్చి వారికి శిక్షల నుంచి కాపాడే చర్యలను మానుకోవాలన్నారు. సమాజంతో పాటు చట్టాలలో మార్పు వస్తే కాని ఇటువంటి సంఘటనలు రెండవ సారి జరగకుండా ఉంటాయన్నారు. పలువురు వైద్యులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఒక మహిళా వైద్యురాలికే రక్షణ లేకుండా పోతే సామాన్య మహిళ పరిస్థితి ఏమిటని, భారతదేశంలో ఇటువంటి సంఘటనలు తరచూ జరగడం సిగ్గుచేటుగా ఉందన్నారు. సమాజంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పిల్లలను ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యులు కూన మోహనబాబు, సాసుపల్లి హేమచందర్, పొందర జగదీష్, డి.బాలక్రిష్ణ, జోత్స్న, రాజకుమార్, సందీప్ కుమార్, పవన్ కుమార్, సత్యసుభాష్, లక్ష్మీనారాయణ, మేఘన, సుధీర్ కుమార్, బమ్మిడి అశ్వని, ప్రజాసంఘాల నాయకులు చాపర వేణుగోపాల్, ఎన్.గణపతి, కుత్తుమ వినోద్ కుమార్. గోరు వాసుదేవరావు, గ్రీస్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్, సూర్యతేజ, విద్యావాహిని కరస్పాండెట్స్ దానేటి కామేశ్వరరావు, తిరుపతిరావు, న్యాయవాది జి ఎం ఎస్ అనిల్ రాజ్ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థినిపై హత్య పాశవికం

*** మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు తేవాలి * వైద్యులకు కొరవడిన రక్షణ**

*** జూడాల ధర్నాకు సంఘీభావం తెలిపిన డాక్టర్ దానేటి శ్రీధర్**

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 17 (వార్త):** రోగుల ప్రాణాలు రక్షించే వారికే వైద్యుల ప్రాణాలకే రక్షణ లేకుండా పోయిందని ప్రముఖ వైద్యుడు, జనసేన నాయకుడు దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో కలకత్తాలో వైద్య విద్యార్థిపై అత్యాచారం, హత్య ఘటనలను నిరసిస్తూ జూనియర్ డాక్టర్లు చేపట్టిన ధర్నాకు డాక్టర్ దానేటి శ్రీధర్ శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ నిరంతరం రోగులకు సేవలందిస్తూ ప్రజల బాధలను తొలగించే వైద్యులపై దాడులు వాశవికమైన చర్య అని అభివర్ణించారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆ విద్యార్థినిపై కొందరు సైకోలు మానవ మృగాల్లా



విరుచుకుపడి అత్యాచారం చేయడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. మహిళలకు పని ప్రదేశాల్లో, కళాశాలలో రక్షణ కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు విచారణ చేపట్టి చేతులు దులుపుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. ఇటువంటి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తన ఆసుపత్రిలో మహిళల కోసం ప్రత్యేక గదులు నిర్మించానని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళల భద్రత విషయంలో పూర్తి స్థాయిలో శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘటనపై యావత్ ప్రపంచం సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి ఘటనల వల్ల మహిళల్లో భయాందోళనలు ఎక్కువ అవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కళాశాలల్లో, పని ప్రదేశాల్లో మహిళలకు పూర్తిస్థాయి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని డిమాండ్ చేశారు.

## వైద్యులు, సిబ్బంది నిరసన ర్యాలీ

**సంతబొమ్మాళి, ఆగస్టు 17 (వార్త):** మండల కేంద్రమైన సంతబొమ్మాళిలో ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు నౌపడ, దండుగోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది సంయుక్తంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దండుగోపాలపురం, సంతబొమ్మాళి, నౌపడ వైద్యులు డాక్టర్ సుధీర్, సంధ్య, నందిని మాట్లాడుతూ కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై నిందితులను శిక్షించి వారికి శిక్ష పడేటట్లు చూడాలని, ప్రభుత్వ వైద్యులకు భద్రత కల్పించాలని కోరారు. ప్రజారోగ్యం మా బాధ్యతని మా రక్షణ ప్రభుత్వ బాధ్యతని నినాదం చేస్తూ ప్రజాస్వామ్య దేశంలో నేడు ఇలాంటి స్త్రీలపై ఆకృత్యాలు, ఆసుపత్రిలో దుండగులు వీరంగం సృష్టించడం బాధాకరమని చట్టాలు మరింత బలంగా ఉండి దోషులకు శిక్ష పడే వరకు వదిలిపెట్టరాదని వారు తెలిపారు. కలకత్తాలో ట్రైనీ వైద్యురాలపై అత్యాచారం చేసి హత్య చేయడం చూస్తే వైద్యుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్యులపై దాడులను సహించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. వైద్యులకు తగిన భద్రత రక్షణ లేకపోవడం అన్యాయమని అన్నారు. సంతబొమ్మాళి పీహెచ్సీ వద్ద నిరసన తెలిపిన వైద్యులు, వైద్య సిబ్బంది ప్లే కార్డులతో ర్యాలీగా సంతబొమ్మాళి బస్టాండ్ వరకు దోషులను శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే దర్యాప్తు చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రేజేటి సుబ్రహ్మణ్యం, వెంకటరావు, ఎంఎల్ హెచ్పిలు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413